

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,2 జూన్ 2025

8 పేజీలు


## కోవిడ్ పెరుగుతున్నందున

# అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రజలకు మంత్రి కొలుసు పార్థసారధి సూచన**




**నూజివీడు,మేజర్‌న్యూస్ :** దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున కొవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు, సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని,రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్ పాటించాలని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భవతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన వారికి కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, మాస్కులు, పీపీఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగాఉండాలని,వైద్యాధికారులకు మంత్రి, ఆదేశాలు జారీచేశారు.ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, ముఖ్యంగా ప్రభుత్వ హాస్పటల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మెరుగైన వైద్యానికి వైద్యపరికారాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు అదేశించారు.ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతోఅధికారులుపనిచేయాలన్నారు.కోవిడ్‌ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రజలంతా మాస్క్,శానిటైజేషన్,తగుజాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చున్నారు,



## ఖచ్చితమైన తూకంతో, నాణ్యమైన సరుకులు

# అందించాలి

**- రేషన్ దుకాణాలలో సరుకుల పంపిణీని పరిశీలించిన కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** చౌకధరల దుకాణాల ద్వారా ఖచ్చితమైన తూకంతో, నాణ్యమైన సరుకులు ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రేషన్ డీలర్లకు సూచించారు. స్థానిక తంగెళ్లమూడిలోని యు.భ్రమరాంబ కు చెందిన 126 నెంబర్ రేషన్ షాపు , కర్రి మంగకు చెందిన 127 రేషన్ షాపులలో ప్రజలకు రేషన్ పంపిణీని ఆదివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని 1123 రేషన్ దుకాణాల ద్వారా 6 లక్షల 20వేల146 కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.65 సంవత్సరాల వయసు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. ప్రజలకు సక్రమమైనరీతిలో రేషన్ సరుకులు అందించాలని రేషన్ షాపుదారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో ఉదయం 8 నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4నుండి8గంటల వరకు రేషన్ షాపు తప్పనిసరిగా తీసి ఉంచాలన్నారు. రైస్ కార్డుదారులకు 15వ తేదీ వరకు సరుకులు అందించాలని,65సంవత్సరాల వయస్సుదాటినడవలేని పరిస్థితులలో ఉన్న వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి 5వ తేదీలోగా రేషన్ సరుకులు అందించాలన్నారు.

- తరువాయి 2లో..

# సేవాభావంతో డీలర్లు రేషన్ పంపిణీ చేయాలి

- గత ప్రభుత్వంలో అక్రమాలకు ఇక చెల్లు
- రేషన్ దుకాణంను ప్రారంభించిన కేంద్ర మంత్రివర్మ, మంత్రి 'నిమ్మల'



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇకనుంచి రేషన్ దుకాణాల వద్ద పంపిణీ జరిగే రేషన్ సరుకులనుసేవాభావంతో డీలర్లు అందజేయాలని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడులు తెలిపారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరిగిన,తూకంలో తేడాలు ఉన్న, ఎటువంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరంగ్రామంలో రేషన్‌దుకాణమును ఇరువురు మంత్రులు ప్రారంభించారు.నియోజకవర్గంలో బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు.ఈసందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు.మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్‌పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు,అవినీతికి తావులేకుండాకూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా అమలవుతుందన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాల్లోనేనిత్యవసరసరుకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు.గత జగన్ ప్రభుత్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం అమలకు నోచుకోలేదన్నారు.

**- మా ఊరు భగ్గేశ్వరం - కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ** -మా ఊరు భగ్గేశ్వరం. నా తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారు. ఉద్యోగంలో చేరి భీమవరంలో స్థిరపడ్డాం. మా తాత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఏడేళ్ల జైలు శిక్షను అనుభవించారు. భగ్గేశ్వరం బాపిరాజుగా పేరు పొందారంటూ గ్రామంతోఉన్న

- తరువాయి 2లో..

# మీకోసం 1100 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు నమోదు

**- వివరాలు తెలుసుకోవచ్చు : జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఈనెల 2 సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, డివిజనల్, మండల, మున్సిపల్ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ 2 వ తేదీన జిల్లా స్థాయితో పాటు డివిజనల్, మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చ న్నారు. అదే విధంగా అర్జీదారులు అర్జీలునమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చు అని వివరించారు. అలాగే వారి అర్జీల నమోదు,నమోదైన అర్జీల గురించి వాటి స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## వార్లకోడు డ్రైన్ ప్రక్షాళన పనులు ప్రారంభించిన ఎన్డీఏ కూటమి నాయకులు



కైకలూరు,మేజర్‌న్యూస్: స్థానిక కైకలూరులో ముంపుకు కారణమయ్యే ప్రధాన సమస్య పుల్లవ డ్రైన్,వార్ల కోడు డ్రెయిన్కు మోక్షం కల్పించిన కూటమి ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా కైకలూరు, ఆటపాక గ్రామాలు వరదలు వస్తే ముంపుకు గురవ్వుతున్నాయి దానికి ప్రధాన కారణం పుల్లవ డ్రైన్, వార్లకోడు డ్రైన్ల నందు పూడిక తీత చేయకపోవటం,ఆక్రమణలు తొలగించకపోవడం ప్రధాన కారణంగామారింది.గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు పుల్లవ డ్రైన్ మీద పూడిక తీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఉప్పుటేరు నుండి మొదలుపెట్టి ఆటపాక వరకు పూర్తయిందని, ఆటపాక నుండి ఆచవరం వరకు త్వరలోనే పూర్తవుతుంది అని తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు కలిసి వార్లకోడు డ్రెయిన్ ప్రక్షాళన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ శాసనసభ్యులు కామినేని దూరదృష్టితో పాలన చేస్తారని, చేపట్టిన డ్రెయిన్ల ప్రక్షాళనతో అన్ని చిన్న, పెద్ద డ్రెయిన్లు, కాలువలు అన్నిటిని పూడికలు తీసి, కాలనీ లలో ముంపు నివారణకు అన్ని చర్యలు గత కొంతకాలంగా తీసుకుంటున్నట్టు తెలిపారు. డ్రెయిన్ల ప్రక్షాళనలో భాగంగా ఈ రోజు వార్లకోడు డ్రెయిన్ పనులు కామినేని శ్రీనివాస్ స్వయంగా తమ స్వంత నిధులతో పనులు చేయిస్తున్నారని కూటమి నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకటకృష్ణ, పూల రాజి, వీరభత్తిన సుధా, కీర్తి వెంకటరాం ప్రసాద్ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన తూకంతో, నాణ్యమైన సరుకులు అందించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ-పోస్ యంత్రంలో కార్డుదారులు వివరాల నమోదు,బియ్యం తూకం వేసే విధానాన్ని జిల్లా కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలని రేషన్ షాపుదారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రేషన్ సరుకులు తీసుకున్న రైస్ కార్డుదారులతో కలెక్టర్ రేషన్ సరుకుల నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజులపాటి గంగాధర్, ప్రభుతులు పాల్గొన్నారు.

## సేవాభావంతో డీలర్లు రేషన్ పంపిణీ చేయాలి

మొదటిపేజీ తరువాయి

అనుబంధాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు. మా తాత, నాన్నల స్ఫూర్తితో ఈ ఊరి అభివృద్ధికి మంత్రి రామానాయుడుతో కలిసిపూర్తిసహకారం అందిస్తా నంటూ హామీఇచ్చారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు తాగునీరు,రోడ్లు, డ్రైన్లు వంటి వాటికి ప్రాధాన్యతను ఇస్తానన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గ ఎమ్మెల్యేలలో మంత్రి రామానాయుడు ముందుంటారని నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలతో మమేకమై నిరంతరం పనిచేస్తారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా శ్రీ పద్మ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజిని,బోనం చినబాబు , ఎర్రం శెట్టి పద్మారావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్ కాసకోటి వీరభద్రరావు, నిల్ల వీరభద్రం దొంగ బాబాయి, కుక్కల దుర్గాప్రసాద్, కుక్కల సత్యనారాయణ, పెచ్చెట్టి నాని, అంద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో దేశ నాయకుల జీవితాలపై అవగాహన



నర్సాపురం,మేజర్‌న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్నవేసవిజ్ఞాన తరగతుల లో భాగంగా ఆదివారం హాజరైన విద్యార్థులు చేత దినపత్రికలు,దేశ నాయకులుజీవితచరిత్రలు చదివించడం,పుస్తక సమీక్ష వారు నేర్చుకున్న విషయాలు మీద చర్చించడం జరిగింది.రిటైర్డ్ డి జి ఎం పర్సన్ సింగరేణి కాలరీస్ ఆర్ సివి రాజు రీసోర్స్ పర్సన్‌గా పాల్గొని పిల్లలకు సింగరేణి కాలరీస్ ఆవిర్భావం కంపెనీ గురించి జియాలజి ప్రకారంగ నులుఆయిల్ ఏవిధంగా ఏర్పడతాయి అనే విషయాన్ని తెలియజేశారు. అనంతరం రిసోర్స్ పర్సన్ జీవన్ కుమార్ సాఫ్ట్వేర్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) గురించి చాట్ జిపిటి ప్రాముఖ్యత,దాని పనితనం వినియోగం గురించి పిల్లలకు వివరించారు.డాక్టర్ అమ్మాజీ పద్యాలు, కథలు, ఆత్మూరి రమసంజూస్ డాన్స్ ఇన్స్టిట్యూట్ డాన్స్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు హెచ్ఎం,సత్యనారాయణ,సూర్యంబాబు ,విక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాలను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజే ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



కైకలూరు,మేజర్‌న్యూస్: స్థానిక కైకలూరు పట్టణంలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయంలో నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ సంఘం వారి సంఘ విద్యార్థి దినోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠలావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంఘంలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఉపకరణాలను మరియు పుస్తకాలను ఇకనుంచి మేము ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. తదనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతులను, పుస్తకాలను పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు తుపాకుల సోమాచారి అధ్యక్షతన నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పూల రాజి, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, ఏఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కే.కే.బాబు, బీసీ సంఘ కార్యదర్శి గంగునేని వరప్రసాద్, అన్నం రాంబాబు, డి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రేషన్ అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



కైకలూరు,మేజర్‌న్యూస్:రేషన్ లబ్ధిదారులకు పారదర్శకంగా రేషన్ సరుకులు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో నూతన రేషన్ విధానాన్ని కూటమి నాయకులతో కలిసి పున ప్రారంభించి రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ సరుకులు వ్యానుల ద్వారా ఎప్పుడు వస్తాయో తెలియక లబ్ధిదారులు గంటలు తరబడి పనులు మానుకుని ఎదురు చూసే వారిని కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా నెలలో 15 రోజులు పాటు ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం రెండు పూటలా సరఫరా చేసే విధానంతో రేషన్ సరుకులను పంపిణీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ల రాజు,కూటమి నాయకులు తిరుమాని గోపాలకృష్ణ,మోకా రామకృష్ణ, తిరుమల శెట్టిఈశ్వర పరశురాముడు. జక్కుల పౌల్ రాజు.వాతాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులు అందించాలి : ట్రైకార్ చైర్మన్ బొరగం



బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్ : రేషన్ దుకాణాల్లో నాణ్యమైన సరుకులు అందించాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు.బుట్టాయగూడెంలోని 7వ నెంబర్ రేషన్ షాప్ లలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ పీవీ చలపతి రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ చౌకధరల దుకాణాల్లో నాణ్యమైన సరుకులు ప్రజలకు అందించాలన్నారు.సక్రమంగా రేషన్ సరుకులు అందించాలని సూచించారు. రేషన్ షాపులలో అందించే సరుకుల ధరల వివరాలు,స్టాక్‌వివరాలను తప్పనిసరిగా బోర్డులో తెలియ జేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో రేషన్ షాపు తప్పనిసరిగా తీసి ఉంచాలన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటి నడవలేని పరిస్థితులలో ఉన్న వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందించాలని తెలిపారు. సివిల్ సప్లై ఆర్ ఐ కె.పద్మ,నియోజకవర్గ రైతు కార్యదర్శి గద్దె అబ్బులు,కుందుల శ్రీను, మనెల్లి బాలు, మందపాటి మోజెస్, మణికల శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- గృహ నిర్మాణశాఖ అధికారులతో టీసీ నిర్వహించిన మంత్రి
- రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్‌కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3ఏజెన్సీ వారిగాఇండ్ల నిర్మాణ లక్ష్యాలను సంబంధిత అధికారులకు రాష్ట్ర గృహనిర్మాణశాఖ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి నిర్దేశించారు. ఆదివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా హౌసింగ్ సిబ్బంది హౌసింగ్ లేఅవుట్ నందు ఉన్న ఆప్షన్ 3ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా చేశారు. ఏలూరు నుంచి జిల్లా గృహ నిర్మాణ అధికారి, పలువురు హౌసింగ్ ఇంజనీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ త్రీ కింద 18,849 ఇళ్లు నిర్మించవలసి ఉండగా,ఇప్పటి వరకు 3,225 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారన్నారు.రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్ కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. సదరు లక్ష్యాలను పూర్తి చేయుటకు గృహ నిర్మాణ సిబ్బందిసకాలంలో మెటీరియల్స్,బిల్లులు అందచేయవల సిందిగా మంత్రిఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ జి.సత్య నారాయణ, ఈస్థాయిలో హౌసింగ్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దొడ్డిపట్లలో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

యలమంచిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని దొడ్డిపట్ల వైసీపీ నాయకులు ఓదూరి భాస్కరరావు పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్నట్లు వైసీపీయలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# పేదింటి ఆడపిల్ల వివాహానికి విశ్వబ్రాహ్మణుల సహాయం



**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు నగరానికి చెందిన పేదింటి ఆడపిల్ల వివాహానికి విశ్వబ్రాహ్మణ సంఘీయులు పెద్దమనసుతో అందించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారం కామాక్షి విశ్వబ్రాహ్మణ సత్రంలో చిట్టూరి సత్యన్నారాయణ కుటుంబానికి అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ)అందచేశారు. కమ్మరి వృత్తి ద్వారా జీవనం సాగించే చిట్టూరి సత్యన్నారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిరెండవకుమార్తె వివాహం చేసేందుకు తగిన ఆర్థిక స్థోమత లేక విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిల్లా సంఘం కార్యదర్శి శివశ్రీ ని ఆశ్రయించగా ఆయన విజ్ఞప్తి మేరకు విశ్వబ్రాహ్మణ సంఘీయులు. విరాట్ సేవా ట్రస్ట్, వెస్సోట్రస్ట్, ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘం, శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం, వడ్రంగిపనివారల సంక్షేమ సంఘం సభ్యులు ,షుమారు 1లక్షా 50 వేల రూపాయలు ఖర్చుతో వివాహం జరిపించేందుకు ముందుకొచ్చారు. కాగా ఆదివారం సంఘీయులసమక్షంలో కొంత నగదును ఆ కుటుంబానికి అందచేశారు . ఈసందర్భంగా శివశ్రీ మాట్లాడుతూ నా విజ్ఞప్తి కి స్పందించి. పేదింటి ఆడపిల్ల వివాహానికి మంచి మనసుతో ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. వివాహానికి మాంగల్యం ఇతర ఆభరణాలు నగదు అందిస్తున్న ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘానికి. విందుభోజన ఏర్పాట్లు చేస్తున్న విరాట్ సేవా ట్రస్ట్ వారికి, వెస్సోట్రస్ట్ హైదరాబాద్ వారికి, కామాక్షి విశ్వబ్రాహ్మణ సత్రం పాలక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమసోదరి వివాహానికి పెద్దమనసుతో సహకరిస్తున్న సంఘీయులందరికి చిట్టూరి కామాక్షి కృతజ్ఞతలు తెలిపారు కాగా ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు. లక్కోజు వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రధాన కార్యదర్శి లంకలపల్లిజగదీష్ విరాట్ సేవా ట్రస్ట్ చైర్మన్ కొత్తల శివకుమార్ ట్రస్ట్ సభ్యులు,వడ్రంగిపనివారల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొట్లూరి శివరావు,సంఘం నాయకులు అద్దంకి సత్యన్నారాయణ,కామకోటి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు దుకాణాల వద్దనే పంపిణీ

## – రేషన్ షాప్‌ని ప్రారంభించిన ఎమ్మెల్సీ జయ మంగళ



**కైకలూరు, మేజంన్యూస్** : స్థానిక కైకలూరు గ్రామంలోని రిజిస్టర్ ఆఫీస్ పక్కన గల నిత్యవసర సరుకుల చౌక ధర దుకాణాల ( రేషన్ షాపును) ప్రారంభించి రేషన్ కార్డు సభ్యులకు రేషన్ పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జూన్ 1 తారీకు నుండి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు చౌక ధర దుకాణాల వద్దనే పంపిణీ చేయబడుతుందని, ప్రతి నెల ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు రేషన్ షాపులో నిత్యవసర సరుకులు ఇస్తారని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రేషన్ షాప్ కు వెళ్లి రేషన్ తీసుకోవాల్సిందిగా కోరారు, కూటమి ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఎప్పుడు నిలుస్తుందని, రేషన్ సరుకులు దళారుల చేతుల్లోకి వెళ్ళకుండా మంచి నిర్ణయం తీసుకొని తిరిగి మరల రేషన్ షాపులను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే వికలాంగులకు, వృద్ధులకు 65 సంవత్సరాల లోపు వారికి నిత్యవసర సరుకులు ఇంటి వద్దకే వచ్చి అందజేస్తామని, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా చౌక ధర దుకాణాల డీలర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపును ప్రారంభించిన తాసిల్దార్



**కుక్కునూర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ డీలర్ల సమక్షంలో రేషన్ అందించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఆదివారం నాడు మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో షాప్ నెంబర్ 2214005 గల పి వెంకట రుక్మిణి షాపు ను తాసిల్దార్ రమేష్ బాబు కూటమి నాయకులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ని 21 రేషన్ షాపులు ఈరోజు ప్రారంభించడం జరిగిందని మండలం మొత్తం మీద సుమారు 12552 రేషన్ కార్డులు ఉన్నాయని వారికి మొత్తానికి కూడా రైసు కందిపప్పు పంచదార అలాగే మరికొన్ని నిత్యవసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించడం జరుగుతుందని ఈ షాపులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు పనిచేస్తాయని నెలలో 15 రోజులు ప్రజలకు రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని ఆరోగ్యం బాగా లేని వారికి వికలాంగులకు 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటికి వెళ్లి రేషన్ ఇవ్వడం జరుగుతుందని రేషన్ పై మీకు ఎటువంటి సమస్యలు ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి8008301552 నెంబర్ కు గాని సహాయ పౌరసరఫరాల అధికారి తాసిల్దార్ 9492362623 గల నెంబర్లకు తెలియజేయగలరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ములిశెట్టి నాగేశ్వరరావు,ములిశెట్టి యుగంధర్ మోదంపరపు వెంకన్న బాబు కోటగిరి సత్యనారాయణ కరేటి అప్పారావు మంత్రి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 3న చేతి వృత్తిదారుల జిల్లా సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం 3 వ తేది మంగళవారం ఏలూరులో జరుగుతుందని సంఘం జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య తెలిపారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న చేనేత,కమ్మరి, కుమ్మర, నాయి బ్రాహ్మణ ,రజక, దర్జీ, విశ్వబ్రాహ్మణ తదితర వృత్తుల వారు సరైన ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేతి వృత్తిదారులకు ప్రభుత్వాలచే అందే సంక్షేమ పథకాలు అరకొరగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 3న ఏలూరు స్ఫూర్తి భవనంలో జరిగే జిల్లా సమావేశంలో చేతి వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు హాజరవుతున్నారని కన్నయ్య తెలిపారు.

# నేడు సిపిఐ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా

**ఏలూరు,మేజర్ న్యూస్** : ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇండ్ల స్థలాలు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 2న సోమవారం మండల తహాశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు పేద ప్రజలను సమీకరించి పాల్గొనాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా గ్రామీణ ప్రాంతాలలో సెంటున్నారా , పట్టణ ప్రాంతాలలో సెంటు ఇంటి స్థలం ఇచ్చిందని, ఆ స్థలం ఇంటి నిర్మాణానికి సరిపోదని వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడే తెలిపిందని వారు తెలిపారు. రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వమే ఇవ్వాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు.

# ప్రజాభిప్రాయం మేరకే రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ

## – ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి





**ఏలూరు,మేజర్ న్యూస్** : ప్రజాభిప్రాయమే కూటమి ప్రభుత్వ పాలనకు ఆమోదయోగ్యమైన నిర్ణయమని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. వారి అభిప్రాయం మేరకే తిరిగి చౌకధరల దుకాణాలను ప్రారంభించామన్నారు. తంగెళ్ళమూడిలోని 126వ నెంబర్ రేషన్ షాపు,కొబ్బరితోట మెయిన్ రోడ్ రామాలయం వద్దనున్న 3వ నెంబర్ రేషన్ షాపు,తూర్పువీధి పోతురాజుబాబు గుడి వద్దనున్న 27వ నెంబర్ రేషన్ షాపు వద్ద నిత్యావసరాల సరుకుల పంపిణీని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత షాపులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆయన అనంతరం ఈ పోస్ యంత్రం ద్వారా వినియోగదారుల వేలిముద్రలు తీసుకున్నారు. క్యూలో నిల్చున్న వినియోగదారులకు స్వయంగా రేషన్ సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలతో మమేకమై వారి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తోందన్నారు. వారి అభిప్రాయాల మేరకే చౌకధరల దుకాణాల ద్వారా తిరిగి రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్న ఆయన ప్రజాసంతృప్తికర వాతావరణంలో డీలర్లు నిత్యావసర సరుకుల పంపిణీని చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలోఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,డిప్యూటి మేయర్ వందనాల దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పునః ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆదివారం ప్రారంభించారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సకాలంలో సరుకులు అందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు వారు తెలిపారు.పట్టణంలోని షాప్ నెం: 62-అంతర్వేది దుర్గావరలక్ష్మి వాటర్ వర్క్స్ రోడ్, షాప్ నెం35 వలవల వేంకటేశ్వర్లు, కరింశెట్టిపాలెం, తూర్పు తాళ్ళు, పోలీస్ స్టేషన్ సమీపం, హైవే రోడ్లోని షాపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రెవెంకట్రమణ,తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, కూటమినాయకులు, వీర మహిళలు,కౌన్సిలర్లు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సమీక్షించిన కేంద్ర మంత్రి వర్మ





**- దక్షిణ సల్మారా-మాంకాచర్ జిల్లాలో అభివృద్ధి పనులపై ఆరా**
**- అస్సాంలో వర్షాలు, వరదల మధ్య 16 గంటల రోడ్డు ప్రయాణం**

**ఢిల్లీ/ భీమవరం,మేజర్‌న్యూస్:** అస్సాం రాష్ట్రంలోని దక్షిణ సల్మారా-మాంకాచర్ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడానికి కేంద్ర ఉక్కు ,భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రెండు రోజులపాటు జిల్లా పర్యటన చేశారు. వరదలు, వర్షాలున్నా లెక్కచేయకుండా కేంద్ర మంత్రి ప్రజలసమస్యలనునేరుగా తెలుసుకోవ డానికి గౌహతీ నుంచి దక్షిణ సల్మారా వరకు16 గంటలకుపైగా రోడ్డుమార్గంలో ప్రయాణించడం ప్రత్యేకతగా నిలిచింది.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాల అమలు స్థితిని పరిశీలించారు. జల జీవన్ మిషన్, అమృత్ సరోవర్, రోడ్డు అనుసంధానంతో సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మౌలిక వసతులు సమకూర్చడంలో జిల్లా అధికారుల కృషిని ప్రశంసించారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించి, బిఎస్ఎఫ్ సిబ్బందిని కలసి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. సరిహద్దు భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలగురించివివరాలుఅడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ, పంచాయతీరాజ్‌శాఖ,రోడ్డు నిర్మాణం, జల పరిరక్షణ వంటి పలు విభాగాల పనుల గురించి అధికారులతో సమీక్షించారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ దార్శనికతలో అస్సాం రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తుంది అని దక్షిణ సల్మారా-మాంకాచర్ జిల్లా అభివృద్ధికిప్రత్యేక దృష్టి పెట్టమన్నారు.సరిహద్దు జిల్లాల ప్రజల అవసరాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తుంది, అని శ్రీనివాస వర్మ తెలిపారు.

# యోగా ద్వారా ఐక్యత - వారధి

**- నేటి నుండి 6 వరకు యోగా పై మండల స్థాయిలో పోటీలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యోగా ద్వారా ఐక్యత - వారధి పేరిట ఈ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు మండల స్థాయిలో యోగ పై పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.2వ తేదీన జూనియర్ విభాగం(10బి18 వయస్సు) సోలో యోగా ఆసనాలు, సూర్య నమస్కారం, ప్రాణామాయం, మెడిటేషన్ లలో ఉ.7:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు.జూన్ 3వ తేదీన యువజన విభాగంలో (19-35 వయస్సు), సీనియర్ విభాగంలో 35 సంవత్సరాలు వయస్సు పైబడిన వారికి సోలో యోగఆసనాలు, సూర్య నమస్కారం, ప్రాణామాయం మెడిటేషన్ లలో ఉ.7:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు. 4వ తేదీ జూనియర్ యంగ్, సీనియర్ విభాగాల్లో యోగ సాంగ్,యోగ పెయింటింగ్ ,యోగపై స్కిట్ ,రోల్ ప్లే పోటీలు నిర్వహించబడతాయన్నారుజూన్ 6వ తేదీ జూనియర్ యంగ్ ,సీనియర్‌విభాగాల్లో క్విజ్,పోస్టర్,స్లోగన్, వ్యాస రచన షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీఅంశాలపై పోటీలు నిర్వహించబడతాయన్నారు. మండలస్థాయిలో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించబడతాయన్నారు.

# అక్రమాలకు తావులేకుండా ప్రతి ఒక్కరికి రేషన్

**- రేషన్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లి లో రేషన్ షాపును ఆదివారం ఎమ్మెల్యే చిర్రిబాలరాజు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఇటువలే రేషన్ వాహనాలను రద్దు చేసిన విషయం తెలిసిందే అయితే నాణ్యమైన రేషన్ సరుకులను నేరుగా రేషన్ షాపుల వద్ద పొందే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జూన్ 1 నుండి రేషన్ బియ్యంతో పాటు నిత్యవసరాలకు సంబంధించిన సరుకులు కూడా తక్కువ ధరకు అందిస్తామని ప్రకటించడం జూన్ 1న ఎమ్మెల్యే బాలరాజు చేతుల మీద రేషన్ షాపులను ప్రారంభించారు. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ప్రతి ఒక్కరికి రేషన్ అందే విధంగా డీలర్లు ముందుకు సాగాలని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిర్రిబాలరాజు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన, టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్లు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, ఎంపీపీ కోర్స పోచమ్మ, సరిపల్లి సత్యనారాయణ రాజు, నాలి శ్రీనివాస్ సర్పంచ్ చిర్రి జగదాంబ, కొప్పుల సత్యనారాయణ,తాసిల్దార్ ఉదయ్ కుమార్ ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ పలు శాఖల అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 4న వైసిపి నిర్వహించే వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను నిరసిస్తూ అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా ఇచ్చిన్న హామీలను నెరవేర్చని సందర్భంగా ఈ నెల 4న వెన్నుపోటు దినం గా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టబోతుంది.ఆదివారం చింతలపూడి మండలంలో వెన్నుపోటు దినం పోస్టర్‌ను నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు విడుదల చేశారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ జానకి రెడ్డి పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 4న చింతలపూడి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కంభం విజయరాజు పిలుపు నిచ్చారు.

# 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ





**- శాసనసభ్యులు పత్సమట్ల ,**
**ఆప్కాబ్ చైర్మన్ గన్ని ,జేసి ధాత్రిరెడ్డి**

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలులో రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.రేషన్ షాపులో బియ్యం ,పంచదార పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగుల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మన్, ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులనుపాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాలవద్ద పంపిణీచేస్తారని తెలిపారు. వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 1123 రేషన్ దుకాణాల ద్వారా 6,20,146 రైస్ కార్డుదారులు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి మ.12 గం.వరకు,తిరిగి సా.4.00 నుంచి రా.8 గంటల వరకు తమకు దగ్గరలో ఉన్న రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చన్నారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు, దివ్యాంగులకు ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు మ.12 గంటల నుంచి సా.4 గం.వరకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే రేషన్ అందించబడు తుందన్నారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రైస్‌కార్డుదారులకు ఏటువంటి ఆసౌకర్యం లేకుండా రేషన్ అందించాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాలు వద్దే రేషన్ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేయడానికోసం తీసుకువచ్చిన ఎండియు వాహనాల పథకం సరైన రీతిలో పనిచేయలేదన్నారు.వాహనాలు నెలలో కొద్దిరోజులే తిరిగేవని,ఒకే చోట నిలిపి సరుకులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శివ రామమూర్తి, తాసిల్దార్ రమాదేవి, మండల,గామ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# యోగా రిజిస్ట్రేషన్‌లు త్వరితగతిన పూర్తి చేయాలి

**- నేటి నుండి మండల స్థాయిలో పోటీలు జేసి పి.ధాత్రిరెడ్డి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రం వరకు 6,59,725 మంది రిజిస్ట్రేషన్స్ పూర్తిచేసుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8.30 లక్షల మందిని భాగస్వాములను చేయాలనే లక్ష్యానికి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 6,59,725 మంది రిజిష్టర్ అయ్యారన్నారు.లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేయాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు గ్రామ స్థాయిలో వివిధ స్థాయిల్లో యోగాకు సంబంధించిన పలు అంశాలపై పోటీలను నిర్వహించగా ,వాటిలో 18,991 మంది పాల్గొనగా వారిలో 15,150 మంది విజేతలుగా నిలిచారన్నారు. సోమవారం నుంచి మండల స్థాయిలో పోటీలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పోటీల్లో గ్రామ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు మండల స్థాయిలో పాల్గొంటారన్నారు.

# ప్రతి పల్లెకి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

**– రూ.3.84 కోట్లతో వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**జీలుగుమిల్లి,మేజన్‌న్యూస్** : ప్రతి పల్లెకి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతి గ్రామానికి హై లెవెల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతూన్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి మద్య బర్రింకలపాడు రూ.29.5 లక్షలు, జీలుగుమిల్లి రూ.50.9, పి రాజవరం రూ.34.2,చిర్రి వారి గూడెం రూ.34.2, మడకం వారి గూడెం రూ.31.7,పి.అంకంపాలెం రూ.49.6, రౌతుగూడెంరూ.36.5, ములగలంపల్లి రూ.44.4, అంకన్న గూడెం రూ.47.1, గోపాలపురం రూ.28.9లక్షలు మొత్తంరూ.3.84 కోట్లతో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు జనసేన అధికార ప్రతినిధి గడ్డ మణుగు రవికుమార్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రతిగ్రామానికి కూటమి ప్రభుత్వంలో స్వచ్ఛమైన త్రాగునీరుని అందించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన అన్ని వసతులను సమకూర్చుతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నడుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, ఎంపీపీ కోర్సా పోచమ్మ, సర్పంచ్ చిర్రి జగదాంబ, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, తాసిల్దార్ ఉదయ్, ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, పలు శాఖల అధికారులు, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ సైనికులు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి వారి అదేశముల మేరకు ఏలూరు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమము నిర్వహించినట్లు జిల్లా సైనిక సంకేమ అధికారి కె.వి. సాయిప్రసాద రావు తెలిపారు.ఆదివారం స్థానిక కోటదిబ్బ లోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కేతినేని భాస్కరరావు, కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో యోగాంధ్రకార్యక్రమము నిర్వహించారు. సీనియర్ యోగా గురువు ఎక్స్ సార్జంట్ కె. ఆదినారాయణ యోగా ప్రాణాయామం ప్రాక్టీస్ చేయించారు. సుమారు 25 మందిమాజీ సైనికులతో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాద రావు ,సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్** : మండలంలోని చక్కర దేవరపల్లి గ్రామంలో రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునః ప్రారంభం కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు.ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారు.ఎప్పుడు వాహనం రేషన్ వస్తుందో తెలియక పనులు మానుకుని ఇంటిదగ్గర ఎదురుచూస్తూ ఉండేవారు.ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించింది.ప్రజలకు ఏఇబ్బంది రాకుండా సరుకులు పంపిణీ చేస్తాం అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని రేషన్ షాప్‌లలో దివ్యంగులకు వృద్ధులకు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందించారు.ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేదీ వరకురేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయిలబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి, ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చు.65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో ప్రభుత్వం అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాల గంగాధర్ తిలక్ జీవిత చరిత్ర వివరణ



**పెదపాడు,మేజర్ న్యూస్** : శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కుమారి నీలాద్రి నాగపావని లోకమాన్య బాలగంగాధర్ తిలక్" జీవిత చరిత్రను విపులంగా తెలిపారు. జాతీయవాది, సంఘసంస్కర్త,భరత జాతీయెద్యమ పితగా పేర్కొంటారు. అతను జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించాడు దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో అతను చెప్పుకోదగిన పాత్ర పోషించాడు,అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడిగా భావిస్తారు. ఈయనకు "లోకమాన్య"అని బిరుదు కలదు. నృత్య శిక్షణలో భాగంగా బాలబాలికల చేత డాన్స్ నేర్పించి వారితో చేయించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు 10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

# చిన్నారులకు నీతికధలు బోధన



**ఏలూరు,మేజర్ న్యూస్** : కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ముందుగా చిన్నారులకు చదవటం మాకిష్టం" సంధర్భముగా పుస్తక పఠనం లోని వివిధ రకాల నీతికథలను చదివించుట, కథలుచెప్పించడంజరిగింది. అనంతరం రిసోర్స్ పర్సన్ డి.శ్రీవల్లి చిన్నారులకు సరస్వతి నమస్తుభ్యం"అసతోమా సద్గమయతమసోమా జ్యోతిర్గమయ"శ్లోకాలతో ఆరంభించారు. తధుపరి చిన్నారులకుగ్రంథాలయాలు విజ్ఞాన ఘనులు,విజ్ఞాన సముపార్జనాలు,విజ్ఞాన నిలయాలు,కావున తరచుమీ ఖాళీసమయాన్నీ వృధా చేసుకోకుండా, సమ్మర్ క్యాంప్"అనంతరంకూడా గ్రంథాలయాలకు తరచువచ్చివిజ్ఞాన వంతులుకావాలి. ప్రతిఒక్క విద్యార్థి గ్రంథాలయం సభ్యత్వం పొంధాలి అనికోరారు. అనంతరం చిన్నారులకు సందడిగా సరదా ఫన్నీగేమ్స్ ఆడించారు. ఈశిక్షణ తరగతులనుడిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు, పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి.సందీప్ కుమార్,బివిఎస్.లక్ష్మి విద్యార్థులు,పాల్గొన్నారు.

# రేషన్ పక్కదారి పట్టకుండా పంపిణీకి కూటమి ప్రభుత్వం కృషి



**ఏలూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్రవ్యాప్తంగా రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి రేషన్ డిపోలను మళ్లీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో, ఏలూరు నగరంలోనూ రెండు రేషన్ డిపోలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఏలూరు వెంకటాపురం పంచాయతీ పరిధిలోని 5వ డివిజన్ శ్రీరామనగర్ కాలనీలోని షాప్ నెం.136, 4వ డివిజన్ చెంచులకాలనీలోని షాప్ నెం.155లను ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. వికలాంగులు, 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటికే సరుకులు చేర్చే ఏర్పాటు కూడా ఉంది" అని తెలిపారు. గత వైసీపీ పాలనలో రేషన్ సరుకులు దళారుల చేతుల్లోకి వెళ్లి ప్రజల హక్కులను దోచేసిన తీరును విమర్శించిన ఆయన,'రేషన్ వాహనాల పేరుతో కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్లు యర్రాలక్ష్మీ,పసుపులేటి మధుసూదనరావు, పలువురు ఎన్డీఏనాయకులు,కార్యకర్తలు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కుకున్నూరు,మేజర్ న్యూస్** : మండల పరిధిలోని కుక్కునూరు రైతు భరోసా కేంద్రంలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఆ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనిషి ఏకాగ్రత పెరుగుతుందని ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని ప్రతి మనిషి ఒత్తిడితో బాధపడుతూ ఉన్న సమయంలో ఆరోగ్యాన్ని మెదడును సక్రమంగా ఉంచటంలో యోగా చాలా ఉపయోగపడుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఎం ఆర్ సి రమేష్ వివిధ శాఖల ఉద్యోగస్తులు పాల్గొనడం జరుగుతుంది.

# అభివృద్ధి - సంక్షేమం దిశగా కృషి





## : మంత్రి రామానాయుడు

### - రూ 4.24 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పాలకొల్లు,మేజర్‌న్యూస్** : నియోజకవర్గంలో నన్ను గెలిపించిన నా కుటుంబ సభ్యులైన ప్రజల రుణం తీర్చుకునేలా సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఉల్లంపర్రు, మట్టపర్రు గ్రామాల్లో రూ 4.24 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మట్టపర్రు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు తానే చేశానని, మళ్లీ ఇప్పుడు చేయబోతున్నట్లు చెప్పారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో రూపాయి పని నోచుకోలేదు అన్నారు. ప్రధానంగా గ్రామంలో మట్టపర్రు ఛానల్ కు కాంక్రీట్ గోడ నిర్మాణ పనులను 2.58 కోట్లతో చేపడుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం జరిగేందుకు మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ ఎంపీపీ సబ్బితి సుమంగళి సర్పంచ్ దొమ్మేటి శ్రీను గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పితాని వెంకటేష్ కోడి విజయభాస్కర్ ఎల్లామిల్లి వెంకట్రావు కుక్కల సత్యనారాయణ దేవరపు దొరబాబు రాంజీ అంబేద్కర్ కేత హరికృష్ణ మైగపుల శ్రీనివాసరావు జుత్తిగ ప్రియా తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే కూటమి లక్ష్యం :

## విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం/పెంటపాడు, మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం పట్టణం షాప్ నెంబర్ 16 రూరల్ మండలం మండలంలోని కొత్తూరు గ్రామంలో పెంటపాడులో రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన రాష్ట్ర విప్ ,శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్,అధికారులు ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ భాను, తాడేపల్లిగూడెం ఎమ్మార్వో సునీల్ కుమార్ పెంటపాడు ఎమ్మార్వో సీతారత్నం కూటమి నాయకులు వలవల బాబ్జి. కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎన్ డీ యూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, నగరపాలక పంచాయతీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌కు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు సరి అయిన వేతనాలు, ఇతర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకట రమణ మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్యలకు ఈ వినతి పత్రాలు అందించారు. వాస్తవంగా సుమారు 12వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నట్లు వారు తెలిపారు.

# 4న వెన్నుపోటు దినంను విజయవంతం చేయండి

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల నాలుగో తేదీన జరగనున్న వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు కోరారు. ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నందువల్ల, ప్రజా వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నందువల్ల రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తామని నాగేశ్వరావు వెల్లడించారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరు సునీల్, ఏలూరు పార్లమెంట్ జిల్లా పరిశీలకులు వంకా రవీంద్రనాథ్, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు జెట్టి గురునాధ రావు చింతలపూడి, పోలవరం, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జులు కంభం విజయరాజు, తెల్లం బాలరాజు, మామిళ్ళపల్లి జయప్రకాష్ , జిల్లా నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, వామిశెట్టి హరిబాబు, అయినాల రమణమూర్తి,గురజాల పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.



# గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని,ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారని మండల పరిధి ఈదర గ్రామ సర్పంచ్, నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకులు దొండపాటి ఏసుపాదం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ క్రమంలో నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో ఆదివారం రేషన్ ద్వారా నిత్యవసర వస్తువులను కూటమి నేతలు ,అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసు పాదం మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు.ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు ప్రభుత్వం కల్పించిదని తెలిపారు. అలాగే 65 యేళ్ల పైబడిన వారికి, దివ్యాంగులకు వారి,వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొండపాటి చిట్టిబాబు, సాంబిరెడ్డి, కేబుల్ శ్రీను, కూటమి నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులు పున ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు







**నర్సాపురం, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు శనివారంరేషన్ షాపుల ద్వారా పేదలకునిత్యవసరాలుఅందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో చేపట్టారు.పట్టణంలోని ఏడో వార్డులో కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ కుమార్, మండలంలోని కొప్పర్రు గ్రామంలో సర్పంచ్ నల్లి వరలక్ష్మి, 5 రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సరుకుల పంపిణీ చేపట్టారు. జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్,ఉప సర్పంచ్ అందే కవి కుమార్,ఎంపీటీసీలు పత్తి లక్ష్మీ సంపూర్ణ బద్ద శాంతి కుమారిజనసేన,టిడిఎ ,బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గొంది గ్రామంలో సర్పంచ్ మద్దాల అంజిబాబు, ఎర్రం శెట్టి నాగేశ్వరరావు సరుకులను పంపిణీ చేశారు.

# పూర్తి పారదర్శకంగా డిఎస్సీ -2025 పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ టీచర్ల కలలను సాకారం చేయడానికి, ప్రభుత్వపాఠశాలల్లో విద్యాప్రమాణాలను పర్చాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన డీఎస్సీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని దళిత జేఏసీ జాతీయ కమిటీ చైర్మన్ పేరికే వరప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. వెంటనే గత ఏడాది జూన్ 13వతేదీన మెగా డిఎస్సీ ఫైలుపై తొలిసంతకం సంతకం చేశారు. ఆ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 16,347 పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబర్ లో టెట్ నిర్వహణ అనంతరం ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శక విధానంలో పకడ్బందీగా మెగా డిఎస్సి -2025 పరీక్షలను ఈనెల 6నుంచి ఆన్ లైన్ విధానంలో నిర్వహించడానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. మెగా డిఎస్సీకి సంబంధించిన అభ్యర్థులనుంచి ప్రధానంగా 5 అభ్యర్థనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. పూర్తిస్థాయి పరిశీలన చేసి అభ్యర్థులకు నష్టం జరగని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# మాదక ద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

- సమాచారం ఉంటే 1972, 14446 టోల్ ఫ్రీ నెంబర్లకు అందించాలి
- 5కె వాక్ థాన్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి ,ఎమ్మెల్యే చింతమనేని










**ఏలూరు,మేజర్‌న్యూస్** : మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు.ఆదివారం నషాముక్త్ భారత్‌అభియాన్,అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ,పోలీస్,ఎక్సైజ్,ఈగిల్‌టీమ్, వైద్య ఆరోగ్యశాఖ, సంయుక్త ఆధ్వర్యంలో వట్లూరు సర్. సి.ఆర్.ఆర్.మహిళా కళాశాల నుండి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన 5కె వాక్ థాన్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. వాక్‌థాన్‌లో సుమారు 600 మందికి పైగా వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్ సిసి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డ్రగ్స్‌నియంత్రణ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు రహిత సమాజానికి కృషి చేద్దామని ఏర్పాటు చేసిన సిగ్నేచర్ బోర్డుపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంతకాలు చేసారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 1972స్టేట్ టోల్ ఫ్రీ నెంబరు, నేషనల్ టోల్ ఫ్రీనెంబరు 14446లకు అందించాలని కోరారు.జూన్, 26వ తేదీన అంతర్జాతీయమాదకద్రవ్యాల వినియోగం నివారణ దినోత్సవం సందర్భంగా జూన్,1వ తేదీ నుండిజూన్, 26వ తేదీ వరకు మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కల్పించుకుని దానిని ఇతరులకు తెలియజేయాలని సూచించారు. ఈనెల 26 వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

– ప్రతిభ కనపరిచిన వారికి మెడల్స్ బహుకరణ –వాక్ థాన్ కార్యక్రమంలో అత్యంత ప్రతిభ కనపరిచిన 5 మంది పురుషులకు, 5 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మెడల్స్ బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావుకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మెడల్ బహూకరించారు.దీనితోపాటు పురుషుల విభాగంలో ఎం.సిహెచ్ రాజు,ఎస్.భార్గవ్,డి.నరేంద్ర బాబు,ఎక్సైజ్ శాఖకు చెందిన డి. శ్రీనివాసు,జి.ఎస్.కె. ధనరాజులకు,మహిళల విభాగంలో కె.పి.డి.టిస్కూల్‌కు చెందిన విద్యార్థినీలు జి.భవ్య వర్షిణి, సిహెచ్. లావణ్య, సెయింట్ థెరిస్సాకు చెందిన యం. జాహ్నవి ప్రియ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సిహెచ్. సూర్యచక్రవేణి,వి.మల్లికలకు కలెక్టర్ మెడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా లోని పలువురు అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



**ఏలూరు,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21వ తేది నీ పురస్కరించుకుని, ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఆదివారంపెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు దెందులూరు పోలీసు స్టేషన్ సిబ్బంది సామూహిక యోగాసనాల సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ'యోగాంధ్ర"వేడుకల్లో పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు యోగా ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర" వేడుకలలో భాగంగాఈకార్యక్రమం జరిగింది.యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని, మానసిక ప్రశాంతత,ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పెదవేగి ఇన్స్పెక్టర్ తెలిపారు. నిత్యం ఒత్తిడికిలోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దెందులూరు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ పునః ప్రారంభం

- చేబ్రోలులో రేషన్ సరుకులు పంపిణీ ప్రారంభించిన జేసి,ఎమ్మెల్యే



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రేషన్ పంపిణీ కార్యక్రమం చౌక ధరల దుకాణం నుండి పంపిణీనిని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో జరిగిన రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. చేబ్రోలు చౌక ధరల దుకాణం 38 లో బియ్యం,పంచదార పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రైస్ కార్డుదారులు ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మ.12 గం.వరకు,తిరిగి సా.4 నుంచి రా.8 గంటల వరకు తమకు దగ్గరలో ఉన్న రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చున్నారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు, దివ్యాంగులకు ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు మ.12 గంటల నుంచి సా.4 గం.వరకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే రేషన్ అందించబడుతుందన్నారు.కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టోల్ ఫ్రీ నెంబర్ ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో లబ్ధిదారులతో వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసి రేషన్ పంపిణీ సమాచార ఇవ్వాల్సిందిగా డీలర్లను ఆదేశించారు.ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేయడానికోసం ఎండియు వాహనాల పథకం తీసుకువచ్చారని,"కానీ ఇది సరైన రీతిలో పనిచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ సునీత,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.శివ రామమూర్తి, తాహసిల్దార్ రవికుమార్, స్థానిక అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల పంపిణీ హర్షణీయం

- ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు




**పోలవరం,మేజర్‌న్యూస్**: ప్రభుత్వం రేషన్‌షాపులద్వారా నిత్యావసరాల పంపిణీ వ్యవస్థనుగా పునఃప్రారంభించడం హర్షనీయమని ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పోలవరం మండల కేంద్రంలో స్థానిక బెస్తావీది రేషన్ షాపు వద్ద జరిగిన రేషన్ షాపుల పునఃప్రారంభ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ నెల నుండి ప్రతి నెలా ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకూ నిత్యావసరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ లబ్దిదారులు తమ రేషన్ సరుకులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవచ్చునన్నారు. 65 ఏళ్ళు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా రేషన్ ఇంటి వద్దకే అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్దారు సాయిరాజు,డిప్యూటి తహశీల్దారు కంభంపాటి శ్రీనివాసరావు, వీఆర్వోలు గాంధీ, వినయ్, టీడీపీ మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ,టీడీపీ సీనియర్ నాయకులు కుంచే దొరబాబు, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, జనసేన సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదంప్రసాద్, బీజేపీ నాయకులు బొరగం వెంకటలక్ష్మి, వల్లభనేని మంగతాయారు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, మంగిన కొండ, రేషన్ డీలర్లు రేషన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## మఠంగూడెంలో రేషన్ పంపిణీ



**లింగపాలెం,మేజర్ న్యూస్** : లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామంలో ఆదివారం రేషన్ డీలర్ల సమక్షంలో రేషన్ అందించాలని ఆదేశానుసారం, మఠంగూడెం గ్రామంలో 8 నెంబర్ రేషన్ షాపు ను, ప్రారంభించిన జిల్లా బిజెపి పార్టీ ప్రెసిడెంట్ చౌటుపల్లి విక్రమ్ కిషోర్,మఠంగూడెం కూటమి నాయకులు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జాస్తి శ్రీను, గంట కేసు బాబు, గంట పండు,బిజెపి నాయకులు రాయింకుల చక్రధరావు ,తాళం సోంబాబు, జాస్తి లక్ష్మీనారాయణ,తూంపాటి కిషోర్,, తదితర కూటమి నాయకులు, వీఆర్వో, పాల్గొన్నారు.

## నేడు చింతలపూడిలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక



**చింతలపూడి, మేజర్‌న్యూస్** : ఈ నెల 2వ తేదీన సోమవారం చింతలపూడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చింతలపూడి లోని యంఆరోవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు.ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో కూడా యధావిధిగా సంబంధిత అధికారులతో గ్రీవెన్స్ స్వీకరణ నిర్వహించబడుతుందన్నారు. అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు కాగా ఈ అవకాశం నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని,నాలుగు మండలాల కూటమి పార్టీ అధ్యక్షులు ఈ సమాచారం అందరికి అందేలా చేయాలనీ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ తెలిపారు.